## స్పోర్ట్స్ కిట్ల అందజేత


కిట్లను అందజేస్తున్న ఎంపీపీ మోహిద్, ఎంపీడీవో

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 3 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మోహిద్, ఎంపీడీవో బాలె మల్లేశ్ ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులకు స్పోర్ట్స్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామాలకు కిట్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ వాల్ సింగ్, సర్పంచ్‌లు టేకు గంగారాం, పార్శపు శ్రీనివాస్, నాయకులు ఆకుల వెంకగౌడ్, బుద్దుల నారాయణ, బీర్ల మల్లయ్య ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కడెం, అక్టోబర్ 3: మండలంలోని లింగాపూర్‌ను మరో మండలంగా ఏర్పాటు చేయడాన్ని నిలిపివేయాలని స్థానికులు కోరారు. ఈ మేరకు కడెం మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుంచి తహసీల్ కార్యాలయం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడెం మండలంలో ఇప్పటికే దస్తురాబాద్ మండలంగా ఏర్పాటు అయ్యిందని, దీంతో కడెం చిన్న మండలంగా మారిందని, ఇప్పుడు మళ్లీ లింగాపూర్‌ను ఏర్పాటు చేస్తే మరింత ఇబ్బంది అవుతుందని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. అనంతరం తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రాన్ని ఈ కార్యక్రమంలో కడెంకు చెందిన వివిధ వ్యాపారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

దస్తురాబాద్,అక్టోబర్ 3 : మండలంలోని మున్యాల గ్రామ జడ్పీ పాఠశాల హెచ్ఎంగా వామన్ రావు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. కాగా మంగళవారం ఇదే పాఠశాలలో విరమణ పొందిన ఉపాధ్యాయుడు అడ్డగూరి ప్రభాకర్ ఆయనకు స్వాగతం పలికి ఉపాధ్యాయులతో కలిసి శాలువా కప్పి సన్మానించి, అభినందనలను తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, మల్లేశ్, బాలకృష్ణ, భూమన్న, మల్లేశ్, రాధిక, కృష్ణవేణి పాల్గొన్నారు.

## స్కూళ్ల బలోపేతానికి కృషి చేయాలి

దస్తురాబాద్,అక్టోబర్ 3 : మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు జొన్నల రవీందర్, బచ్చు శ్రీనివాస్, జీ రవీందర్ బదిలీపై వచ్చారు.దీంతో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు మర్యాదపూర్వకంగా మంగళవారం వారిని కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మరింత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయుడు అడ్డగూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


నూతన ఉపాధ్యాయులను అభినందిస్తున్న కోట వేణు

# వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

- కడెం, ఉడుంపూర్ రేంజ్ అధికారులు అనిత, శంకర్
- మండలకేంద్రాల్లో ర్యాలీలు

కడెం, అక్టోబర్ 3: వన్యప్రాణుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని కడెం, ఉడుంపూర్ రేంజ్ అధికారులు అనిత, శంకర్ అన్నారు. కడెం, ఉడుంపూర్ రేంజ్ పరిధిలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కడెంలో స్థానిక అటవీశాఖ కార్యాలయం నుంచి తెలంగాణతల్లి విగ్రహం వరకు ర్యాలీ తీసి అక్కడే ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఉడుంపూర్ రేంజ్ అధికారులు ఉడుంపూర్ నుంచి కల్లెడ సమీపంలోని ఐ లవ్ కవ్వాల్ టైగర్ రిజర్వు లోగో వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వోలు అనిత, శంకర్ మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమన్నారు. వేసవికాలంలో అటవీ దగ్ధం జరిగితే ప్రజలు అధికారులకు సమాచారం అందించడంతో పాటు, అటవీ సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వన్యప్రాణులతోనే మానవాళీ మనుగడ సాధ్యమనే విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని వారు సూచించారు. ఈ నెల 9వ తేదీ వరకు వారోత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్వోలు ప్రకాశ్, సిద్దార్థ, ఎఫ్‌బీవోలు, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కడెం : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉడుంపూర్ రేంజ్ అటవీ శాఖ అధికారులు, సిబ్బంది

### ఖానాపూర్ పట్టణంలో..

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 3 :అడవులతో పాటు వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎఫ్ఆర్వో వినాయక్ అన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో రెండోరోజు మంగళవారం విద్యార్థులతో కలిసి ర్యాలీ తీసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆటవీశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### పెంబి మండలకేంద్రంలో..

పెంబి, అక్టోబర్ 3: వన్య ప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎఫ్ఆర్వో రామకృష్ణ అన్నారు. మండలకేంద్రంలో వన్య ప్రాణుల సంరక్షణ వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో పాటు అటవీ అధికారులు ర్యాలీ తీసి వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణులను వేటాడడం చట్టరీత్యనేరమన్నారు. భావితరాలకు వన్య ప్రాణులను అందిచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ప్రతాప్ నాయక్, ఎఫ్ఎస్‌వో శ్రీనివాస్, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.



ఖానాపూర్ టౌన్ : ర్యాలీ తీస్తున్న అటవీశాఖ అధికారులు


కడెం : ర్యాలీ నిర్వహిస్తున్న కడెం రేంజ్ అధికారులు


పెంబి : ర్యాలీ తీస్తున్న అధికారులు, విద్యార్థులు

## స్వర్ణకారుల సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న స్వర్ణకారుల సంఘం సభ్యులు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 3 : ఇటీవల వినాయక నిమజ్జనంలో విద్యుత్ షాక్‌కు గురైన బాధిత కుటుంబాలకు పట్టణ స్వర్ణకారుల సంఘం నాయకులు సాయం చేసి భరోసాగా నిలిచారు. పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన పలువురు విద్యార్థులు వినాయక నిమజ్జనంలో విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ స్వర్ణకారులు రూ. 11 వేలు ఆర్థిక సాయంగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో కడార్ల వెంకటేశ్, తోగిటి జగన్, సింహరాజుల బ్రహ్మం, వడ్లూరి శ్రీనివాస్, శ్రీరాముల నరేశ్, రంగు రవి, అజయ్ బాబు, దురిశెట్టి భీమేశ్, తుమ్మనపల్లి నరేశ్, సత్యనారాయణ, బికునూరి ప్రవీణ్, వేణు, శేషాద్రి, ప్రవీణ్, శ్రీపాద వెంకటాద్రి, కడార్ల గంగనర్సయ్య ఉన్నారు.

## ఆయుస్మాన్ భారత్ పథకంలో చేరాలి


అవగాహన కల్పిస్తున్న ఎంపీవో

పెంబి, అక్టోబర్ 3: వైట్ రేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరరూ ఆయుస్మాన్ భారత పథకంలో చేరాలని ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో గల పంచాయతీ కార్యాలయంలో ఆయుస్మాన్ భారత్ పథకంపై మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణా ప్రభుత్వం ఆయుస్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ సేవలను ఒకే వ్యవస్థలోకి తీసుకొచ్చి ఆయుస్మాన్ భారత్ కార్డు పేరిట అందిస్తున్నాదన్నారు. ఈ పథకంలో చేరిన ప్రతిఒక్కరికీ రూ. 5 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్య సేవలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్ సుధాకర్, ఆరోగ్య మిత్ర సునీత తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల సభ విజయవంతంపై హర్షం

నిర్మల్ టౌన్, అక్టోబర్ 3: జిల్లాకేంద్రంలోని సోమవారం జరిగిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసిన కులస్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్న జిల్లా అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ బోండ్ల గంగాధర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలో చేర్చాలని, ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించి కులాలకు చేయూతనందించాలని, జనాభా ప్రతిపాదికన రాజకీయ పదవులను ఇవ్వాలనే డిమాండ్‌తో ఈ సభను నిర్వహించామని పేర్కొన్నారు. ఈ డిమాండ్లను త్వరలోనే మంత్రి అల్లోల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీనిచ్చారు.

## తుదిదశకు జీపీ భవనం పనులు

దస్తురాబాద్, అక్టోబర్ 3 : మండలంలోని దేవునిగూడెంలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన పనులు తుది దశకు చేరుకున్నాయి.పరిపాలనా సౌలభ్యంతో పాటు మారుమూల పల్లెల అభివృద్ధికి సీఎం కేసీఆర్ నూతన పంచాయతీలను ఏర్పాటు చేసి ఆయా చోట్ల పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. ఇందులో భాగంగా దేవునిగూడెం గ్రామ పంచాయతీకి ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్(ఆర్‌బీఎస్‌ఏ) కింద రూ 20 లక్షలు మంజూరు చేయగా భవనం పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే నూతన గ్రామ పంచాయతీ భవనం అందుబాటులోకి రానున్నది.


దేవునిగూడెంలో తుది దశకు చేరుకున్న నూతన భవనం పనులు